

# నవదుర్గ నాయకత్వం!

భవిష్యత్తుకు ఓ ఆకారం అంటూ ఉంటే అది స్త్రీ రూపంలోనే ఉంటుంది.

- శ్రీఅరవిందులు

**శక్తి..**
**నూటికి నూరుపాళ్లు స్త్రీ లింగమే.**
**అనంత తత్వానికి ప్రతీక. ఆమెకు ఎవరో వచ్చి సాధికారత ఇవ్వలేదు.**
తానే సృష్టించుకుంది. తానే అధికారం తీసుకుంది. సృష్టించడం అనేది ఆమెకే తెలిసిన విద్య. విధాత బొమ్మను మాత్రమే చేయగలడు. ప్రాణం పోసేది మాత్రం ఆమే.. మూలపుటమ్మే.

ఆమె విజ్ఞాన స్వరూపం.. సరస్వతిగా.
అధికార స్వరూపం.. పార్వతిగా.
సంపద స్వరూపం.. లక్ష్మిగా.
ఈ మూడు పునాదులపైనే ప్రపంచమంతా నడుస్తున్నది. కాదుకాదు.. అమ్మలగన్న అమ్మే నడిపిస్తున్నది. సృష్టి, పునః సృష్టి, ఆలనపాలన ఆమె బాధ్యతలే. పురుషుడు ఫక్తు సహాయకుడే. అతను కరెంటు తీగ అయితే, ఆమె విద్యుత్తు. అతను కలం అయితే ఆమె సిరా. అతను వాహనం అయితే ఆమె ఇంధనం. అతను గల్లాపెట్టె అయితే ఆమె ధనం.